క్లుప్తంగా

98 శాతం పింఛన్ల పంపిణీ పూర్తి

పామర్రు: మండలంలోని 17 సచివాలయాల పరిధిలో 98 శాతం పింఛన్ల పంపిణీ పూర్తి చేసినట్లు ఎంపీడీఓ భారతి పేర్కొన్నారు. శనివారం మండలంలో జరుగుతున్న పెన్షన్‌ల పంపిణీ ప్రక్రియను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో మొత్తం 8,083 పింఛన్ల లబ్ధిదారులు ఉండగా శనివారం సాయంత్రం నాటికి 7,863 మందికి పింఛన్లు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు.

నారాయణపురంలో చీరల పట్టివేత

పమిడిముక్కల: మండలంలోని కృష్ణాపురం శివారు నారాయణపురంలో శనివారం రాత్రి టీడీపీ శ్రేణులు ఇంటింటికీ వెళ్లి చీరల పంపిణీ చేస్తున్నారనే సమాచారంతో పోలీసులు దాడి చేశారు. ఇద్దరిని అదుపులోకి తీసు క ుని 18 చీరలు స్వాధీనం చేసుకున్నట్టు ఎస్‌ఐ శ్రీనివాస్ తెలిపారు. కాగా గురజాడలో చీరల పంపిణీ ప్రారంభించి పోలీసులు రావడంతో పంపిణీని నిలిపివేశారు. కపిలేశ్వరపురంలో పలుచోట్ల పోలీసులు తనిఖీలు జరిపారు. ఆదివారం ఆ పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు పామర్రు పర్యటన ఉండటంతో జన సమీకరణ కోసం చీరలు పంపిణీకి శ్రీకారం చుట్టారనే చర్చ సాగుతోంది.

ప్రతి గడపకు సంక్షేమ పథకాలు

కైకలూరు: నియోజకవర్గంలో పార్టీలు, కులాలు, మతాలు చూడకుండా కేవలం అర్హతే ప్రామాణికంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరాయని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) సతీమణి వీరాకుమారి చెప్పారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా తామరకొల్లులో ఆమె శనివారం పర్యటించారు. ఆమె మాట్లాడుతూ నిత్యం ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో పనిచేస్తున్న డీఎన్నార్‌కు, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్‌కు రెండు ఓట్లు ఫ్యాను గుర్తుకు వేసి విజయం అందించాలని కోరారు. ఎంపీపీ అడివి కృష్ణ, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు, గ్రామ సర్పంచ్ భట్రాజు శివాజీ, ఎంపీటీసీ సభ్యుడు బుర్ల నాగరాజు పాల్గొన్నారు.

ఉపాధి పనుల తనిఖీ

పమిడిముక్కల: మండలంలోని మేడూరు శివారు జువ్వలపాలెం, చోరగుడి గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి పనులను శనివారం సీఆర్‌డీ అధికారి కొండా నాయక్, క్వాలిటీ కంట్రోల్ అధికారి నాగిరెడ్డి, ఏపీడీ నాంచారరావుతో కలిసి పరిశీలించారు. జువ్వలపాలెం వద్ద జరుగుతున్న పంటకాలువ పనులను పరిశీలించి కూలీలతో మాట్లాడారు. పని ప్రదేశంలో నీడ, తాగునీరు, మెడికల్ కిట్ అందుబాటులో ఉందో, లేదో పరిశీలించారు. మండలంలో జరుగుతున్న పనుల వివరాలను టీఏలు సుబ్బారావు, సుజాతను అడిగి తెలుసుకున్నారు. 25 గ్రామాల్లో శనివారం 4,900 మంది కూలీలు పనిచేసినట్లు టీఏలు చెప్పారు. ఎఫ్ఏ రమాకుమారి, మేట్‌లు మోహిని, చంద్రావతి, వీరంకి జ్యోతి, నారగని అంజలి పాల్గొన్నారు.

వాలీబాల్ అకాడమీకి ఎంపికైన అమృతకు సత్కారం

మండవల్లి: స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (శాయ్) వాలీబాల్ అకాడమీ సెలక్షన్స్‌లో ఎంపికైన స్థానిక బీసీ కాలనీకి చెందిన అమృతను అంబేడ్కర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. అమృత కైకలూరు మండలం ఆటపాకలోని హోలీక్రాస్ హైస్కూల్‌లో 9వ తరగతి చదువుతోంది. రాబోయే కాలంలో మరింతగా ప్రతిభ కనబరచి పేరు ప్రఖ్యాతులు గడించాలని అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు ఎల్ఎస్ భాస్కరరావు, చాబత్తిన విజయ్ కోరారు.

ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ



కైకలూరు: రంజాన్ మాసం సందర్భంగా కైకలూరు జామియా మసీదులో ముస్లిం వెల్ఫేర్ కమిటీ శనివారం ఏర్పాటు చేసి ఇఫ్తార్ విందుకు ఎమ్మెల్యే డీఎన్నార్, ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు.

లక్ష్యం నిర్దేశించుకుని కృషి చేస్తే విజయం తథ్యం

కైకలూరు: విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని కృషి చేస్తే విజయం వరిస్తుందని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్), ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ అన్నారు. స్థానిక జాగృతి ఇంగ్లిష్ మీడియం స్కూల్ వార్షికోత్సవం టౌన్ హాల్లో శనివారం జరిగింది. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యకు ప్రత్యేక స్థానం కల్పించి విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. ప్రిన్సిపాల్ కిషోర్ పాల్గొన్నారు.

సొంత గూటికి కృష్ణబాబు

కైకలూరు: ఎన్‌డీఏ చెప్పుడు మాటలు నమ్మి బీజేపీ అభ్యర్థి కామినేని శ్రీనివాస్ నివాసం వద్ద కూటమిలో శుక్రవారం చేరిన కలిదిండి మండలం సానారుద్రవరానికి చెందిన నున్న కృష్ణబాబు తిరిగి సొంత పార్టీ వైఎస్సార్ సీపీలో శనివారం చేరారు. కలిదిండి మండల టీడీపీ అధ్యక్షుడు పోకల జోగిరాజు ఆధ్వర్యంలో కృష్ణబాబుకు కామినేని పార్టీ కండువా కప్పారు. ఇది జరిగి 24 గంటలు గడవక ముందే కైకలూరు నివాసంలో నున్న కృష్ణబాబుకు ఎమ్మెల్యే డీఎన్నార్ వైఎస్సార్ సీపీ కండువా కప్పారు. ఈ పరిణామంతో ఎన్‌డీఏ కూటమి ఖంగుతింది.వైఎస్సార్ సీపీ నాయకుడు వెంకటేశ్వరరావు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు తిరుమాని రమేష్ పాల్గొన్నారు.

కొడాలి నాని ప్రచారానికి విశేష స్పందన

గుడివాడ టౌన్: పట్టణంలో గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) ఎన్నికల ప్రచారం 11వ రోజు శనివారం కూడా విశేష స్పందన లభించింది. స్థానిక 22వ వార్డులో రైలుపేట, కార్మిక నగర్ ప్రాంతాల్లో మున్సిపల్ మాజీ కౌన్సిలర్ పసలాది ఏసుబాబు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కొడాలి నాని గడప గడపకు ప్రచారం చేశారు. రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, ఎంపీ అభ్యర్థిగా డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర్‌ను అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని కోరారు. స్థానిక రైలు పేటలోని స్థానిక దేవతకు కొడాలి నాని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్మిక నగర్ మసీదు వద్ద ప్రార్థనలు నిర్వహించారు. కొడాలి నానికి మహిళలు హారతులు ఇచ్చారు. పలువురు పూలమాలలు వేస్తూ పూలవర్షం కురిపించారు. ప్రజలకు అభివాదం చేస్తూ కొడాలి నాని ఎన్నికల ప్రచారం కొనసాగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగన్ మోహనరెడ్డి పాలనలో కుల వివక్ష లేదన్నారు. ఎస్సీ, బీసీ, మైనార్టీ, పేద వర్గాల అభ్యున్నతి వారి అభివృద్ధే లక్ష్యంగా ఆయన పాలన కొనసాగుతుందన్నారు. తన రాజకీయ స్వార్థం కోసం వృద్ధులు, వికలాంగులు, వితంతువుల పెన్షన్‌లు వలంటీర్లు ఇవ్వకుండా నిలుపుదలచేసింది చంద్రబాబు నాయుడని పేర్కొన్నారు. తాను అధికారంలోకి రావడానికి చంద్రబాబు నాయుడు ఎంత నీచానికైనా దిగజారతాడన్నారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో పార్టీ నాయకులు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, వైఎస్సార్ సీపీ వివిధ విభాగాల ప్రతినిధులు, మహిళా కార్యకర్తలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.



ప్రచారంలో ఎమ్మెల్యే కొడాలి నాని



ఎమ్మెల్యే కొడాలి నానికి పూలతో స్వాగతం

చంద్రబాబు అన్ని సామాజిక వర్గాలను కించపరుస్తాడు

గుడివాడ టౌన్: టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు తన సామాజిక వర్గాన్ని తప్ప ఇతర వర్గాలన్నింటినీ చులకనగా చూస్తాడని ఆర్యవైశ్య ప్రముఖులు అన్నారు. శనివారం స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఆర్యవైశ్య నాయకులు విలేకరులతో మాట్లాడారు. కిరాణా షాపుల్లో గంజాయి అమ్ముతున్నారని అనడం దురదృష్టకరమన్నారు. ఆర్యవైశ్యులు ఉదయం 8 నుంచి రాత్రి 10 గంటల వరకు కష్టపడుతూ చిరువ్యాపారాలు చేస్తూ నీతివంతమైన సంపాదన చేసుకుంటారన్నారు. అడ్డదారుల్లో గంజాయి, హెరైన్ వంటివి అమ్మి కోట్లు సంపాదించాలనే దుర్మార్గపు ఆలోచన ఆర్యవైశ్యులకు ఉండదన్నారు. చంద్రబాబు 14 ఏళ్లు సీఎంగా చేసి ఎవరిని ఏ విధంగా మాట్లాడాలో కూడా తెలుసుకోకపోవడం ఆయన అహంకారానికి నిదర్శనమన్నారు. చంద్రబాబు క్షమాపణ చెప్పకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న లక్షల మంది చిరువ్యాపారులు ఓటుతో బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఆర్యవైశ్య వాణిజ్య కమిటీ రాష్ట్ర సహాయ కార్యదర్శి దుడ్డు వెంకటేశ్వరరావు(చిన్నా), పట్టణ ఉపాధ్యక్షుడు కొల్లిపర సాయి సుబ్రహ్మణ్యం, 23వ వార్డు ఇన్‌చార్జి రఘుబాబు, వైఎస్సార్ సీపీ నాయకులు రమణకుమార్, నారాయణ, టి. బాలకోటేశ్వరరావు పాల్గొన్నారు.

జగనన్నకు తోడుగా 'మేమంతా సిద్ధం' బ్రోచర్ల ఆవిష్కరణ

గుడివాడ టౌన్: నాయీ బ్రాహ్మణులకు అడిగినవి, అడగనివి ఇచ్చి వారికి చేయూతగా నిలిచిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) అన్నారు. శనివారం ఆయన స్థానిక 22వ వార్డు మాజీ కౌన్సిలర్ పసలాది ఏసుబాబు నివాసంలో జగనన్నకు తోడుగా మేమంతా సిద్ధం అనే బ్రోచర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్ర సమయంలో నాయీ బ్రాహ్మణుల సమస్యలపై చర్చించాలని సంఘం నాయకులు తనను కోరగా పాదయాత్ర గుడివాడలో జరుగుతున్న సమయంలో వారితో సమ్మేళనం చేయించానన్నారు. అప్పుడు జగన్‌మోహన్‌రెడ్డి హామీలతో పాటు మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేసి చూపారన్నారు. ఇందులో భాగంగా టీటీడీ బోర్డు సభ్యులు, ఆంధ్రప్రదేశ్ నాయీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సిద్దవటం యానాదయ్య మాట్లాడుతూ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో మొత్తం ఏడు జీఓలు తెచ్చి బార్బర్ షాపులకు ఉచిత విద్యుత్, షాపు ఉన్నవారికి ఒక్కొక్కరికి రూ. 10 వేలు చొప్పున నాలుగు విడతలుగా రూ. 40 వేలు, రాష్ట్రంలోని 50 వేల పైబడి షాపులకు రూ. 200 కోట్లు పైబడి అందజేశారన్నారు. ఈ విధంగా మొత్తం 7 జీఓల ద్వారా నాయీ బ్రాహ్మణుల అభ్యున్నతికి కృషి చేస్తున్నారన్నారు. ఈ అంశాలను కరపత్రం ద్వారా నాయీ బ్రాహ్మణులందరికి చేర్చడమే తమ లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ఇప్పటికే ఉభయ గోదావరి జిల్లాలలో ఈ పంపిణీ కార్యక్రమం పూర్తి చేశామని శనివారం కృష్ణా జిల్లాలో బ్రోచర్ ఆవిష్కరణ జరిగిందన్నారు. జిల్లా నాయకులు ఈ బ్రోచర్లను నాయీ బ్రాహ్మణులకు అందజేసి వైఎస్సార్ సీపీకి ఓటు వేయాలని కోరతామన్నారు. నాయకులు పొదిలి సత్యనారాయణ, తుండి బాబి, తుండి మధు, జి. మహేంద్ర పాల్గొన్నారు.



బ్రోచర్లు ఆవిష్కరిస్తున్న కొడాలి నాని తదితరులు

వలంటీర్ల మూకుమ్మడి రాజీనామాలు

ముదినేపల్లి రూరల్: వలంటీర్లపై ప్రతిపక్ష నేతల అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మండలంలో వలంటీర్ల మూకుమ్మడి రాజీనామాలు మొదలయ్యాయి. ఇందులో భాగంగా శనివారం పలు గ్రామాలకు చెందిన 50మందికి పైగా వలంటీర్లు తమ రాజీనామా పత్రాలను పంచాయతీ కార్యదర్శులకు అందజేశారు. సింగరాయపాలెంకు చెందిన వలంటీర్లు ఈఓపీఆర్డీ దూలం లక్ష్మీనారాయణకు కార్యాలయంలో రాజీనామా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా టీడీపీ అధినేత చంద్రబాబు వైఖరిని దుయ్యబట్టారు. నిస్వార్థంగా కేవలం గౌరవవేతనంతో సంక్షేమ పథకాలకు సంబంధించి విధులు నిర్వహిస్తున్న తమపై లేనిపోని ఆరోపణలు చేస్తూ కించపరిచేలా వ్యాఖ్యానాలు చేయడం తగదన్నారు. చంద్రబాబు బంటులా వ్యవహరించే రాష్ట్ర మాజీ ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ స్థాయిని మరిచి దిగజారిపోయి టీడీపీ అడుగులకు మడుగులు ఒత్తుతూ తమపై ఈసీకి ఫిర్యాదు చేయడం దారుణమన్నారు. రాజీనామాలతో తామంతా స్వేచ్ఛాజీవులమయ్యామని, రేపటి ఎన్నికల్లో తమ సత్తా ఏమిటో చూపిస్తామని స్పష్టం చేశారు. మండలంలోని సింగరాయపాలెం, కొరగుంటపాలెం, శ్రీహరిపురం, పెనుమల్లి, గురజ గ్రామాలకు చెందిన 50మందికి పైగా వలంటీర్లు రాజీనామా చేశారు.

మొవ్వలో 21 మంది రాజీనామా..

మొవ్వ: మండలంలోని పెదముత్తేవి గ్రామాలకు చెందిన వలంటీర్లు మూకుమ్మడి రాజీనామాలను శనివారం చేశారు. పెదముత్తేవి సచివాలయ పరిధిలో 21 మంది తమ తమ రాజీనామాలను పంచాయతీ కార్యదర్శి వక్కలగడ్డ నరసింహారావుకి అందజేశారు. స్వార్థ రాజకీయాలతో సామాజిక పింఛన్ అందించకుండా అడ్డుకున్న కుటిల రాజకీయాలకు నిరసిస్తూ తాము రాజీనామాలు చేసినట్లు వలంటీర్లు తెలిపారు.

నేడు చంద్రబాబు కృష్ణాజిల్లా పర్యటన

పామర్రు: ప్రతిపక్ష నేత, టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ప్రజాగళం కార్యక్రమంలో భాగంగా ఆదివారం కృష్ణాజిల్లాలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో పామర్రు, ఉయ్యూరులో నిర్వహించే బహిరంగ సభల్లో ఆయన పాల్గొంటారని ఆ పార్టీ స్థానిక నాయకులు వెల్లడించారు.

ప్రతి ఇంటికీ సంక్షేమమే లక్ష్యం

పామర్రు ఎమ్మెల్యే అనిల్‌కుమార్

పామర్రు: ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలతో లబ్ధి చేకూరిందని, రానున్న కాలంలో వైఎస్సార్ సీపీని అందరూ ఆశీర్వదించాలని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. స్థానిక శ్యామలాపురంలో 'మన ఇంటికి మన కైలే' కార్యక్రమం శనివారం నిర్వహించారు. స్థానికులు ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికారు. హారతులిచ్చి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారం కోసం తగు చర్యలు తీసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలను అందించారన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాల లబ్ధి చేకూరితేనే వైఎస్సార్ సీపీకి ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ తప్పకుండా విజయం సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై ఓటును వేసి పామర్రు ఎమ్మెల్యేగా తనను, మచిలీపట్నం ఎంపీగా సింహాద్రి చంద్రశేఖర్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్, వైస్ ఎంపీపీలు ఆరేపల్లి శ్రీనివాసరావు, ఆరుమళ్ల రమాదేవి, ఎంపీటీసీ సభ్యుడు శ్రీనివాసరావు, నందిపు బేబి శాలినీ, కారుమంచి నాగ మల్లేశ్వరరావు, కో–ఆప్షన్ సభ్యులు ఎండీ హస్మతుల్లా, ఉప సర్పంచ్ బాల వెంకటేశ్వరరెడ్డి, కృష్ణామిల్క్ యూనియన్ జిల్లా సభ్యులు బొమ్మారెడ్డి కృష్ణారెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ సురేష్‌రెడ్డి, నాయకులు కాకర్ల వెంకటేశ్వరరావు, తిరుమలశెట్టి వాసు, చిన్నం శ్రీను, సుబ్రమణ్యం, అప్పిరెడ్డి, ప్రవీణ్, కాసులు, సజ్జా సుబ్రమణ్యం, పెద వెంకట రెడ్డి, నాగేంద్రరరావు పాల్గొన్నారు.



స్థానికుల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్

జగనన్నను ఆశీర్వదించాలి

ఎమ్మెల్యే డీఎన్నార్

కలిదిండి: ప్రజారంజక పాలన కొనసాగిస్తున్న ముఖ్యమంత్రి జగనన్నను తిరిగి ఆశీర్వదించాలని స్థానిక ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) అన్నారు. కలిదిండి 13, 14 వార్డులలో గుడ్‌మార్నింగ్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా వార్డులలో పర్యటించి ప్రజాసమస్యలు తెలుసుకుని మాట్లాడారు. ఎలాంటి అవినీతికి తావులేకుండా సమర్థవంతంగా పాలన కొనసాగిస్తున్న జగనన్న తిరిగి సీఎం కావడానికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ మసిముక్కు మారుతి ప్రసన్న, వైఎస్సార్ సీపీ మండల శాఖ అధ్యక్షుడు తిరుమాని రమేష్, క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నంబూరి శ్రీదేవి, ఎంపీటీసీ సభ్యుడు నీలి సుమన్ పాల్గొన్నారు.



అంబేడ్కర్ విగ్రహం వద్ద మాట్లాడుతున్న ఎమ్మెల్యే డీఎన్నార్

చంద్రబాబు క్రైస్తవులను చులకన భావనతో మాట్లాడటం మానుకోవాలి

పామర్రు: టీడీపీ అధినేత చంద్రబాబు క్రైస్తవులు అంటే చులకన భావన ఎందుకని ఏపీ క్రైస్తవ సంక్షేమ సంఘ అధ్యక్షులు సాల్మన్ కొల్లాబత్తుల ప్రశ్నించారు. స్థానిక చాట్లవానిపురంలోని విజన్ లైఫ్ సెంటర్‌లో శనివారం పాస్టర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాస్టర్లకు ఇచ్చే గౌరవ వేతనాన్ని కించ పరచటం సమంజసం కాదన్నారు. వృద్ధులు, వికలాంగులు, కిడ్నీ వ్యాధి గ్రస్తులు, డ్రైవర్లను కించపర్చే విధంగా మాట్లేడే పద్ధతిని చంద్రబాబు మార్చుకోవాలన్నారు. పద్ధతి మార్చుకోక పోతే వచ్చే ఎన్నికల్లో క్రైస్తవులు చంద్రబాబుకు తగిన బుద్ధి చెబుతామన్నారు. రానున్న కాలంలో జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి మద్దతు తెలిపేందుకు అందరూ సిద్ధంగా ఉన్నామన్నారు. క్రైస్తవ సంఘ సభ్యులు టీ షాలేం రాజు, జీ సాల్మన్‌రాజు, ఆర్‌సీఎం చర్చి ఫాదర్ ఎస్ శ్యామ్యూల్, వై సంగీతరావు, ఎం మోషే పాల్గొన్నారు.

నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

గుడివాడ టౌన్: నాయీ బ్రాహ్మణుల కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనేక పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) అన్నారు. శనివారం నాయీ బ్రాహ్మణ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ తొండమల పుల్లయ్య, కృష్ణాజిల్లా డైరెక్టర్ మల్కాపురపు కనకారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్యాలెండర్‌ను కొడాలి నాని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కొడాలి నానీ మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి నాయీ బ్రాహ్మణుల ఆత్మగౌరవం దెబ్బతినకుండా వారిని గౌరవిస్తున్నారన్నారు. 2014లో చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ సచివాలయానికి వెళ్లిన నాయీ బ్రాహ్మణులను కించపర్చిన విధానం ఆ సామాజిక వర్గం ఇప్పటికి మర్చిపోలేదన్నారు. దేవాలయం లాంటి ఈ స్థలానికి మిమ్ములను ఎవరు రానిచ్చారంటూ నోటికొచ్చినట్లు మాట్లాడారన్నారు. తిరిగి 2019లో అధికారంలోకి వచ్చిన జగన్‌మోహన్‌రెడ్డి అనేక విధాలుగా నాయీ బ్రాహ్మణులను ఆదుకున్నారని అందుకుగాను నాయీ బ్రాహ్మణులు సైతం జగన్‌మోహన్‌రెడ్డికి మద్దతుగా ఈరోజు బహిరంగ ప్రచారం చేస్తున్నారన్నారు. నాయీ బ్రాహ్మణ నాయకులు రావులకొల్లు మల్లేశ్వరరావు, దొండపాటి కృష్ణారావు, దేవరపల్లి కోటి, డాక్టర్ వైవీఎస్ఎస్ మూర్తి, డాక్టర్ కొడాలి పూర్ణ, కె. జగన్మోహనరావు, కేకేపీ ప్రసాద్ పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కొడాలి నాని

కూటమి నాయకుల డ్రామాలు నమ్మొద్దు

ముదినేపల్లి రూరల్: రాబోయే సార్వత్రి ఎన్నికల సందర్భంగా నియోజకవర్గంలో ఎన్డీయే కూటమి నాయకులు ఆడే డ్రామాలను ప్రజలు ఎలాంటి పరిస్థితుల్లోనూ నమ్మవద్దని స్థానిక ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) కోడలు దూలం స్వాతి, ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యురాలు ఈడే వెంకటేశ్వరమ్మ అన్నారు. మండలంలోని సింగరాయపాలెంలో వైఎస్సార్ సీపీ తరపున శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించి జగనన్న తిరిగి ముఖ్యమంత్రి కావడానికి సహకరించాలని కోరారు. హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, వైస్ ఎంపీపీలు రాచూరి రాధా, చొప్పర్ల సునీత, సర్పంచ్ బోయిన విమల, నాయకులు మోట్రు ఏసుబాబు, కోమటి విష్ణువర్ధన్, బోయిన రామరాజు, పేర్ని పృథ్వీ, అంజనేయులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులనే గెలిపించండి

కలిదిండి: సార్వత్రి ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థులనే గెలిపించాలని స్థానిక ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) కోడలు దూలం శ్రీఅనుపమ కోరారు. మండలంలోని పెదతాడినాడలో కైకలూరు అసెంబ్లీ, ఏలూరు పార్లమెంట్ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్), కారుమూరి సునీల్‌కుమార్‌యాదవ్ తరపున శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.



సింగరాయపాలెంలో ప్రచారం చేస్తున్న దూలం స్వాతి, నాయకులు

ఇఫ్తార్ విందు ఏర్పాటు

తోట్లవల్లూరు: రంజాన్ మాసాన్ని ముస్లింలు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ ఆకాంక్షించారు. వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో తోట్లవల్లూరులో ముస్లింలకు శనివారం రాత్రి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. తొలుత ఎమ్మెల్యే అనిల్‌కుమార్ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులతో కలిసి పెద్ద మసీదులో జరిగిన ఉపవాస దీక్షల విరమణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముస్లింలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్థానిక ఉర్దూ పాఠశాల బజారులో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే అనిల్‌కుమార్ పాల్గొని ముస్లింలకు భోజనం వడ్డించారు. ఎంపీపీ ఈడ్పుగంటి రాజామణి, జెడ్పీటీసీ సభ్యుడు రామ్మోహన్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కళ్లం వెంకటేశ్వరరెడ్డి, సర్పంచ్ పెనుమత్స రాధిక, వైస్ ఎంపీపీ వెంకటేశ్వరరావు, పంచాయతీరాజ్ జిల్లా కన్వీనర్ రామచంద్రరావు, మాజీ వైస్ ఎంపీపీ పీఎస్ కోటేశ్వరరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు హరిప్రసాద్, నాయకులు శేషిరెడ్డి, గవాస్కర్‌రాజు, శివయ్య, చింతా రాజా, సూర్యనారాయణ, లతీఫ్, రామకృష్ణ, గాలీ సయ్యద్, బుడే పాల్గొన్నారు.



భోజనం వడ్డిస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్